అన్నదాతల సంక్షేమానికి విప్లవాత్మక పథకాలు

కాకినాడ ఎంపీ వంగా గీత

విశాలాంధ్ర - కాకినాడ : అన్నదాతల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తోందని, ఈ విప్లవాత్మక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ ఎంపీ వంగా గీత అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లాలో డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఖరీఫ్-2022లో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం వాటిల్లిన రైతుల ఖాతాల్లో పంట బీమా పరిహారాన్ని జమచేసే ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా కలెక్టరేట్ వివేకానందహాల్‌లో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి కార్యక్రమం నుంచి వర్చువల్‌గా ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, జిల్లా వ్యవసాయ ప్రధాన అధికారి ఎన్. విజయ్ కుమార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్‌పర్సన్ ఎల్. ప్రసాద్, వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు, అధికారులు హాజరయ్యారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీ వంగా గీత, కలెక్టర్ కృతికా శుక్లా తదితరులు పూల మాలలువేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి రైతు దినోత్సవం సందర్భంగా అన్నదాతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఖరీఫ్-2022 సీజన్‌కు సంబంధించి డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం లబ్ధి దారులకు రూ.12 కోట్ల మెగాచెక్‌ను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ రైతులు ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పంటల బీమా పథకాన్ని అమలుచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యమిచ్చి, రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు వివరించారు. కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ రైతులు బాగుంటే సమాజం బాగుంటుంది.. అందుకే రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్-2022 సీజన్‌కు సంబంధించి డా వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం ద్వారా జిల్లాకు చెందిన 16,811 మంది రైతులకు రూ.12 కోట్ల మేర లబ్ధి జరుగుతున్నట్లు వివరించారు.

నిప్పమ్ ఈసీ జేసీగా ముత్యాల జమ్మి

విశాలాంధ్ర - అంబాజీపేట : నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ (ఎన్ఐపీహెచ్ఎం) ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, జనరల్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ మెంబరుగా అంబాజీపేట మండలం మాచవరం గ్రామ పంచాయతీకి చెందిన ముత్యాల శ్రీరామ నాగేంద్ర ప్రసాద్ (జమ్మి) నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంస్థ నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు జమ్మి శనివారం విలేఖర్లకు తెలిపారు. గత మూడేళ్లుగా ఆయన నిప్పమ్‌లో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరుగా ఉండేవారు. ఇప్పుడు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌తోపాటు అదనంగా జనరల్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ మెంబరుగా కూడా ఎంపిక చేశారు. గతంలో మూడు సంవత్సరాలు చేయగా, మరో మూడు సంవత్సరాలు పెంచుతూ సంస్థ నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జమ్మి ఇప్పుడు భారతీయ కిసాన్ సంఘం (బీకేఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఉన్నారు. గతంలో ఆయన రైతు సంఘాలకు అనుబంధంగా బలరామసేన రాష్ట్ర అధ్యక్షునిగా, బీకేఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా కూడా సేవలందించారు. ఈ సందర్భంగా జమ్మిని రైతు నాయకులు, రైతులు, స్థానికులు అభినందించారు.

గృహ నిర్మాణ సంస్థ అవుట్ సోర్సింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు

రిమాండ్‌కు తరలింపు

విశాలాంధ్ర - అమలాపురం : అల్లవరం మండలం బోడసకుర్రు గృహ నిర్మాణ సంస్థ గోడౌన్‌లో ఉన్న స్టీల్‌ను అక్రమంగా, మోసపూరితంగా నమ్మక ద్రోహం చేసి బయట వ్యక్తులకు అమ్మివేసిన కేసులో అందులో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ సరెళ్ళ ఏడుకొండలు వెంకటరమణను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు గృహ నిర్మాణ సంస్థ గోడౌన్ వద్ద గత 3 నెలలుగా సుమారు 36 టన్నుల స్టీల్‌ను అధికారుల కన్నుగప్పి వేరే వారికి అమ్మి వేసినట్లుగా గృహ నిర్మాణ సంస్థ మండల ఇన్‌చార్జి కె శ్రీధర్ ఇచ్చిన ఫిర్యాదు పై అల్లవరం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నిందితుడు చెప్పిన వివరాల ప్రకారం అక్రమంగా అమ్మివేసినటువంటి స్టీల్‌లో సుమారుగా 25 టన్నుల స్టీల్‌ను స్వాధీన పరచుకున్నారు. దీని విలువ సుమారు 18 లక్షల రూపాయలు ఉంటుందని డీఎస్పీ ఎం. అంబికా ప్రసాద్ తెలిపారు. నిందితుడిని అమలాపురం ఏజెఎఫ్‌సి ఎం కోర్టులో రిమాండ్ రిపోర్టుతో హాజరు పరచనున్నట్టు తెలిపారు. అమలాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వీరబాబు నేతృత్వంలో అల్లవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ శ్రీనునాయక్ బృందం కేసును దర్యాప్తు చేశారు.

తప్పుడు వార్తా కథనాలు రాయడం మానుకోవాలి

విశాలాంధ్ర - శంఖవరం : తప్పుడు వార్త కథనాలు రాయదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. తప్పుడు వార్తలు రాసిన వారిపై అవసరమైతే న్యాయ పరంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ హెచ్చరించారు. కాకినాడ జిల్లా శంఖవరంలో ఎమ్ఎల్ఏ గృహంలో మాట్లాడారు. తనకు కాకినాడ ఎమ్మెల్యే ద్వారం పూడి చంద్రశేఖర్ రెడ్డి మధ్య దూరాన్ని పెంచే విధంగా ఒక పిడిఎఫ్ పత్రికలో తప్పుడు కథనం రావడం జరిగిందన్నారు. ఈ వార్త పూర్తిగా అవాస్తవమన్నారు. ప్రతిపక్షాలతో కలిసి కావాలనే ఎమ్మెల్యేలమైన తమ మధ్య మనస్పర్ధలు సృష్టిం చేందుకు ఈ తరహా తప్పుడు వార్తలు రాయిస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో ఎమ్మెల్యేలమంతా ఐక్యంగా ఉన్నామని ఆయన తెలిపారు.

ఉపాధి కూలీకి పాముకాటు

విశాలాంధ్ర - సామర్లకోట : ఉపాధి హామీ పథకంలో భాగంగా శనివారం ఉదయం సామర్లకోట మండలం పవర గ్రామంలో ఉపాధి హామీ పనులలో మేజర్ కాలువ పూడిక తీసే పనిలో ఉండగా ఆలపాటి మేరీ సుందరి అనే మహిళా కార్మికురాలు పాముకాటుకు గురైంది. బాధితురాలిని ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ప్రభాకర్ తెలియజేశారు. ఆమె ఆరోగ్యం మెరుగు అవ్వాలని త్వరగా కోలుకోవాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు.

బస్సుయాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ఈనెల 10వ తేదీన ముమ్మిడివరం నియోజకవర్గంలో జరగబోవు భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్రను జయప్రదం చేయాలని ముమ్మిడివరం మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ గొలకోటి దొరబాబు పిలుపునిచ్చారు. శనివారం ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు అర్ధాని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన మండల పట్టణ విస్తృతస్థాయి సమావేశంలో దొరబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తాళ్ళరేవు మండలం ఇంజరం గ్రామంలో గల వెంకటేశ్వర స్వామి ఆలయము నుండి ప్రారంభమయ్యే బస్సు యాత్ర మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి 3 గంటలకు ఎదురులంక బాలయోగి వారధి వద్ద గల అంబేద్కర్, బాలయోగి, విగ్రహాలకు పూలమాల అలంకరణ చేసి అనంతరం పశువుల్లంక సలాదివారిపాలెం మధ్య గల వారధికి గత ప్రభుత్వం 35 కోట్ల రూపాయలతో నిర్మించిన వారధిని సెల్ఫీ ఛాలెంజ్ చేసి అనంతరం ముమ్మిడివరం బల్ల గేటు సెంటర్లో గల అన్నా క్యాంటీన్, నగర పంచాయతీ భవన్, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్, లను సందర్శించి అనంతరం ముమ్మిడివరం శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణమండపం వద్ద బహిరంగ సభ జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చెల్లి అశోక్, దొమ్మేటి రమణ కుమార్, పొద్దోకు నారాయణరావు, తాడి నరసింహారావు, మీమ్మితి చిరంజీవి, చిక్కాల అంజబాబు, విళ్ళ వీరస్వామి నాయుడు, నడింపల్లి శ్రీను, గోరింట శ్రీనివాసరాజు, కె మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సహాయకుల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం ఐసిడిఎస్ జగ్గంపేట ప్రాజెక్టులో ఖాళీగా ఉన్న అంగన్వాడి సహాయకుల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ పూర్ణిమ కోరారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జగ్గంపేట ప్రాజెక్టు పరిధిలో ఉన్న కిర్లంపూడి మండలం వీరవరం సెంటర్ 7లో ఓసి మహిళా, సోమరాయంపేట సెంటర్ 2లో ఓసి మహిళ, జగ్గంపేట మండలం రామవరం సెంటర్ 3లో ఎస్సీ మహిళా రిజర్వేషన్లు కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను ఈనెల 8 నుంచి 17 తేదీ లోపు ప్రాజెక్ట్ కార్యాలయంలో అందజేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న మహిళలు జులై 1 తేదీ 2023 నాటికి 21 సంవత్సరం నిండి 35 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులు అన్నారు. అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, స్థానికంగా ఆయా ఏరియాలో నివాసం ఉండాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు వినియోగించుకోవాలని సిడిపిఓ కోరారు.

ఉచిత మెగా వైద్య శిబిరం



విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు పట్టణంలోని స్థానిక పాపయ్య చావిడి రామకోవెల వద్ద పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు, శ్రీవిష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా దీపిక శ్రీధర్ ఆధ్వర్యంలో అరిపి వెంకటేష్, అరిపి శ్రీను సహకారంతో మెగా ఉచిత మెడికల్ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 500 మందికి పైన వైద్య సేవలు అందించినట్టు నిర్వాహకులు తెలిపారు. దీనిలో భాగంగా డాక్టర్ పిల్లా శ్రీధర్,డాక్టర్ జి లక్ష్మి ,డాక్టర్ చింతపట్ల శ్రీనివాస్ రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందించారు. ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంపును గొల్లప్రోలు పరిసర ప్రాంత ప్రజలే కాకుండా నియోజకవర్గ ప్రజలు వందల మందికి పైగా వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో వెన్నపు చక్రధర్ రావు, మాజీ సర్పంచ్ గరగ సత్యనందరావు, జనసైనికులు పాల్గొన్నారు.

అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం

విశాలాంధ్ర-నిడదవోలు: వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతే రాజు కావాలని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. పట్టణంలో రూ.73.00 లక్షల రూపాయల వ్యయంతో పూర్తి చేసిన డా.వై.యస్.ఆర్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ను శ్రీనివాస్ నాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ జగనన్న రైతు పక్షపాతని రైతులను ఆదుకునేందుకు రైతుభరోసా పథకాన్ని అమలు చేసి, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు పంట కాల పరిమితిలోనే ఇన్ పుట్ సబ్సిడీ అందజేసి రైతులను ఆదుకుంటుందన్నారు. గత టిడిపి పాలనలో నకిలీ విత్తనాలు నకిలీ పురుగుమందులతో పంట నష్టపోయిన రైతులు ఎందరో ఆత్మహత్యలకు పాల్పడేవారన్నారు. మందులు, విత్తనాలు, పురుగుమందుల నకిలీని అరికట్టేందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ను ఏర్పాటు చేశారన్నారు. ఈ ల్యాబ్ లో విత్తనాలు, ఎరువులు, తోపాటు పురుగు మందుల నాణ్యతను పరీక్షించి రైతులకు మెరుగైన పంట దిగుబడికి అవసరమైన నాణ్యమైనవి అందజేయ డం జరుగుతుందన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముళ్ళపూడి శ్రీనివాస చౌదరి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బురుగుపల్లి సుబ్బారావు,జెడ్పీటీసీ కొయ్యే సూరిబాబు, ఎంపీపీ తిరుమల్ల భాగ్యలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ వెలగన పోలయ్య, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కాలాబత్తుల సుజాత,మున్సిపల్ చైర్ పర్సన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్,జీ. వెంకటలక్ష్మి, వై బాలరాజు, మండల వ్యవసాయ అధికారి గుత్తుల సత్యనారాయణ,వైఎస్ఆర్సిపి మండల, పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - గోపాలపురం : రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజును రైతు దినోత్సవంగా వ్యవసాయ శాఖ ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రైతులనుద్దేశించి ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు పురుగుమందులు అందించడం కోసం భూసార పరీక్షలు తెలుసుకొని తదనుగుణంగా అవసరం మేర ఎరువులను ఉపయోగించు కొనుటకు నాణ్యత పరీక్షల నిమిత్తం రైతులకు అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గంలో అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా గత ఖరీఫ్ సీజన్లో అరటి పంటలో వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం కింద మంజూరైన రూ. 31.21 లక్షల చెక్కునుబాధిత రైతులకు అంద చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ గన్నమనే జనార్దన్ రావు, గోపాలపురం నియోజకవర్గం వ్యవసాయ సలహా మండలి సభ్యులు శ్రీ కూసం రామ మోహన్ రెడ్డి, నాలుగు మండలాల ఎంపీపీ లు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు,పార్టీ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, రైతు సోదరులు వ్యవసాయ అధికారులు, పశు సంవర్ధక శాఖ సిబ్బంది ,వ్యవసాయ ఉద్యాన శాఖ సిబ్బంది, వ్యవసాయ సలహా మండలి చైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం

మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ

విశాలాంధ్ర - కాకినాడ/కాజులూరు : రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. శనివారం మంత్రి వేణుగోపాలకృష్ణ..కాజూలూరు మండలం, తర్లంపూడి, టీ మామిడాడలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో కలసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకూ వెళ్లి గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ..ఏయే కుటుంబాలకు ఏ పథకాల ద్వారా లబ్ధి జరిగిందో తెలిపారు. ప్రజలతో ముచ్చటించి స్థానికంగా ఏవైనా సమస్యలు ఉన్నాయా? అని ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో విద్య, వైద్య రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు వచ్చాయని పేర్కొన్నారు విద్యారంగంలో మనబడి-నాడు నేడు, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన తదితర పథకాలు అమలవుతుండగా నాడు నేడు విధానములో వైద్యరంగంలో ఆసుపత్రులను ఆధునికీకరిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జెడ్‌పీటీసీ సుబ్బారావు, ఎంపీపీ ఎం.భారతి మురళి, ఎంపీటీసీ సింహాద్రి, సర్పంచ్ నరాల బాలరాజు, తహశీల్దార్ సాయి సత్యనారాయణ, ఎంపీడీవో రతన్‌రాజు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాన సంపదకు నిలయాలు గ్రంథాలయాలు

విశాలాంధ్ర - గోపాలపురం : జ్ఞాన సంపదకు నిలయాలైన గ్రంథాలయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చీర్ల పద్మశ్రీ తెలిపారు. శనివారం స్థానిక శాఖ గ్రంథాలయాన్ని శనివారం తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలిం చారు. గ్రంథ పఠనం ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. గ్రంథాలయానికి అవసరమైన మౌలిక వసతుల గురించి ఆమె ఆరా తీశారు. ఇప్పటివరకు గ్రంథాలయాలకు దాతలు చేసిన సహకారాన్ని పరిశీలించి కొనియాడారు. ఈమె వెంట చీరల రెడ్డయ్య, చాగల్లు లైబ్రేరియన్ గద్దె శ్రీనివాసు, ఉపసర్పంచ్ వింత ప్రసాద్ రెడ్డి, పోతుల అప్పిరెడ్డి, ముద్దన మురళి, ముల్లంగి శ్యామ్, హాస్పిటల్ డైరెక్టర్ ముల్లంగి శ్రీనివాసరెడ్డి, సొసైటీ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి. గ్రంథ పాలకులు విజ్జు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఆరోగ్యానికి పెద్ద పేట

విశాలాంధ్ర - అనపర్తి : ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నదని వాలంటీర్ వ్యవస్థతో ముఖ్యమంత్రిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇంటి వద్దకే పాలన తీసుకువచ్చారని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె మాధవి లత అన్నారు. శనివారం కుతుకులూరులో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, సచివాలయం, వెల్నెస్ సెంటర్ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తో కలిసి కలెక్టర్ మాధవి లత ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బలభద్రపురంలో జరిగిన సీఎం కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మిగిలిన 5 వేల మందికి పేదల ఇళ్ల స్థలాలు మంజూరు చేయమని కోరడం దానికి ముఖ్యమంత్రి స్పందించి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని దానికి అనుగుణంగా ఎమ్మెల్యే, ఇతర నాయకుల సహకారంతో భూ సేకరణ కూడా జరిగిందని ఒక నెలలోనే ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ మాధవి లత ప్రకటించారు. ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ 60 ఏళ్లకే పెన్షన్, డ్వాక్రా మహిళలకు మూడో విడత రుణమాఫీ, అమ్మ ఒడి, బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు, చదువుకునే విద్యార్థులకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానిదని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, సర్పంచ్ గొల్లు హేమ తులసి సురేష్, వైస్ ఎంపీపీ పులగం బుల్లి రెడ్డి, పలువురు అధికారులు, ఇంకా పలువురు ప్రజా ప్రతినిధులు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

విశిష్ట సేవలకు పురస్కారాలు

విశాలాంధ్ర - సీతానగరం: విశిష్ట సేవలకు పురస్కారాలు అందుకున్నారు వ్యవసాయ శాఖ ఏఓ సూర్య రమేష్, వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి పురస్కరించుకొని రైతు దినోత్సవం సందర్భంగా వ్యవసాయ శాఖలో రైతులకు విశిష్ట సేవలు అందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ మాధవి లత శనివారం ప్రశంసా పత్రాలు అందచేశారు. దీనిలో రబీ 2022-23 పంట కాలంలో సీతానగరం మండలంలో విశిష్ట సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ నుండి ప్రశంసా పత్రం అందుకున్న వారిలో మండల వ్యవసాయ అధికారి కె.సూర్య రమేష్, కాటవరం వి ఏ ఏ భరద్వాజ్ ఉన్నారు. వీరి ఇరువురికి మండల వ్యవసాయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

గూడ్స్ అసోసియేషన్‌కు సహాయ సహకారాలు అందిస్తా

మాజీ మంత్రి ఎమ్మెల్యే కన్నబాబు

విశాలాంధ్ర - కాకినాడ : అచ్చంపేట జంక్షన్ వద్ద అమరావతి మినీ గూడ్స్ అండ్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్‌ను ఎమ్మెల్యే కన్నబాబు, ఎంపీ వంగ గీతా విశ్వనాథ్, డెవల ప్మెంట్ కమిటీ చైర్మన్ కుర సాల సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి రిబ్బన్ కట్ చేసి అసోసియేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరావతి గూడ్స్ అసోసియేషన్‌కు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని, అందరూ కలిసికట్టుగా ఐకమత్యంతో మెలగాలని స్పష్టం చేశారు. అనంతరం యూనియన్ అధ్యక్షుడు ఏడిద రాజుకు యూనియన్ సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు తిమ్మాపురం గ్రామ సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి లింగ రవి, జంగా గగరిన్, వరప్రసాద్, యూనియన్ నాయకులు నాయుడు ఓనర్స్ అండ్ డ్రైవర్స్ పాల్గొన్నారు.

రైతును మోసం చేసి దినోత్సవం ఏమిటి?

విశాలాంధ్ర - కాకినాడ : రైతులను మోసం చేస్తూ వారి పేరు మీద రైతు దినోత్సవం జరిపే అర్హత వైకాపా ప్రభు త్వానికి లేదని, రైతులు పండించిన ధాన్యాన్ని సేకరించ కుండా బియ్యాన్ని దోచేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ) అన్నారు. శనివారం కాకినాడలోని జిల్లా టిడిపి కార్యాలయంలో జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ సీఎం జగన్ తన తండ్రి దివంగత వైయస్ జయంతి సందర్భంగా రైతు దినోత్సవంను ప్రకటించారని ఆయనకు ఏ విధంగా అర్హత లేదన్నారు. వైయస్ రైతులకు రుణమాఫీ చేశారని, చంద్రబాబు హయాంలో రైతు రుణమాఫీని సుమారుగా 80శాతం చేశారన్నారు. మరి ఇప్పుడు మీరేం చేశారో బహిర్గతం చేయాలన్నారు. జగన్ రైతు భరోసాగా 7500 ఇస్తున్నారని తమ టిడిపి ప్రభుత్వ హయాంలో 17 వేల రూపాయలను ఇచ్చామని తమ హయాంలో పొటాష్ బస్తా 490 రూపాయలు ఉండగా ప్రస్తుతం అది 17వందల రూపాయలకు విక్రయిస్తున్నారన్నారు. పోలవరం పూర్తిచేసేందుకు, నీటి ప్రాజెక్టులు అసంపూర్తిగా నిలిచిపోయాయని ఉన్న వాటికి నిర్వహణ నిమిత్తం నిర్వహణ నిధులను విడుదల చేయడం లేదన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు), పోతుల మోహన రావు, ఉండవిల్లి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

తప్పుడు కథనాలపై ఫిర్యాదు

విశాలాంధ్ర- బిక్కవోలు : నిజా నిజాలు తెలుసుకోకుండా ఓ టీవీ ఛానల్ లో తనపై తప్పుడు వార్త ప్రచారం చేశారంటూ బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు వెంకటరెడ్డి బిక్కవోలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బలభద్రపురానికి చెందిన వైసిపి నాయకుడు వడ్డీల రెడ్డి అశ్లీల నృత్యాలను ప్రోత్సహిస్తున్నారు అంటూ తన పేరుతో ఓ ఛానల్ లో ప్రసారమైందని, ఆ వీడియో సామాజిక మధ్యమాలలో చక్కర్ల కొట్టడంతో ఆయన పోలీసులను ఆశ్రయించారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

విశాలాంధ్ర - తాళ్లపూడి : పాత పెన్షన్ విధానం తప్ప మరేవిధమైన విధానం తమ ఉద్యోగులకు అంగీకారం కాదని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రం ఏలూరు లో జరిగిన ప్రతిఘటన ధర్నా లో డిమాండ్ చేశారు. ధర్నా కొరకు తాళ్లపూడి నుండి 15 మంది తరలి వెళ్లి పాల్గొని విజయవంతం చేసినట్లు జే.ఏ.సి చైర్మన్ మరియు జిల్లా సీపియస్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జోడాల వెంకటేశ్వర రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం తప్ప మరేవిధమైన విధానాలు వద్దని తమ పోరాటం ఆగేది కాదు అని మరి జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ గొంతెత్తి అడగాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమం లో బార్నాల శంకర్, కప్పల ప్రసన్న కుమార్, బాలం మణికుమార్, గెద్దం విజయ కుమార్, కర్రే సురేష్ ,చిన్నం యుగంధర్, టీచర్స్ పాల్గొన్నారు.

సుపరిపాలనందిస్తున్న మోదీ

విశాలాంధ్ర - కొత్తపేట : భారత ప్రధాని నరేంద్ర మోడీ సుస్థిరమైన సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర బీజేపీ స్వచ్ఛ భారత్ కన్వీనర్ పాలూరి సత్యానందం అన్నారు. కొత్తపేట మండల బిళ్ళకుర్రు గ్రామంలో అధ్యక్షుడు పాలాటి మాధవ స్వామి ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు అందజేస్తూ మోడీ తొమ్మిది సంవత్సరాల సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం గూర్చి ప్రజలందరికీ తెలిసేలా వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర పథకాలు ద్వారా ప్రజలు ఏ విధంగా లబ్ధి పొందుతున్నారో ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రజలు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మద్దతు తెలియజేస్తూ 9090902024కు మిస్డ్ కాల్ చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ఉద్దరాజు ప్రసాద్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు కోటిపల్లి దామోదర్, ఇళ్ల పల్లంశెట్టి, జిల్లా ఎస్‌సి మోర్చా ఉపాధ్యక్షుడు బల్ల రాజు, అంబర్ధన సుధాకర్, కుడిపూడి దావీదు రాజు, కిరణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పవన్ కుటుంబంపై అనుచిత పోస్టులు సరికాదు

- పోలీసు స్టేషన్లో ఫిర్యాదు

విశాలాంధ్ర - రాజానగరం : మహిళల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, కొంతమంది వైసీపీ నాయకులు తమ అధినేత కుటుంబ సభ్యులు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం,అనుచిత పోస్టు పెట్టడం సరికాదని రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ మేడ గురుదత్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి గంటా స్వరూపదేవి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశారు. దీనిలో భాగంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులపై వర్రా రవీంద్రరెడ్డి అనే వ్యక్తి సోషల్ మీడియా లో చేసిన పోస్టింగులు సభ్యసమాజం తలదించుకొనేలా ఉన్నాయని మండిపడ్డారు. అతని పై కేసు నమోదు చేసి చట్టరీత్య శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు షేక్ జమాల్ అలీ, రాజాన గరం, కోరుకొండ,సీతానగరం మండల పార్టీ మండలాధ్యా క్షులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీతో భరోసా కల్పించిన ఘనుడు వైఎస్సార్

విశాలాంధ్ర - రాజానగరం : దేశంలోనే తొలిసారిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రంగా ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలతో పాటు ప్రతి ఒక్కరికి ఆరోగ్య భద్రతను కల్పించిన ఘనుడు వైఎస్సార్ అని జిల్లా వైసీపీ అధ్యక్షులు నియోజవర్గ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు.దివంగత నేత వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలో జక్కంపూడి రామ్మోహన్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.దీనిలో భాగంగా వైయస్సార్, జక్కంపూడి రామ్మోహన్ రావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని గత పాలకులు నిర్వీర్యం చేస్తే ప్రస్తుతం ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆరోగ్యశ్రీకి తిరిగి గాడిలో పెట్టడంతో పాటు ఆ పథకంలో మరిన్ని జబ్బులకు వర్తింపజేశారని చెప్పారు.నియోజకవర్గంలో ప్రతి ఒక్కరిని ఆరోగ్యవంతంగా చేసేందుకు జక్కంపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో ఐదు నెలలపాటు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు. స్థానిక హై స్కూల్ ఆవరణలో జిఎస్ఎల్ ,సుభద్ర ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన మెగా వైద్య శిబిరంలో 40 మంది వైద్య నిపుణులు 14 రకాల విభాగాల్లో వైద్య సేవలు అందించారు.వేలాది మంది ప్రజలు తరలివచ్చి, వైద్యసేవలు పొందారు.అనంతరం కోరుకొండ గ్రామంలో ఉల్లిగణ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొనేందుకు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో పార్టీ సిజీసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి,ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ రాజశ్రీ, పార్టీ మండల కన్వీనర్ దూలం పెద్ద, జడ్పిటిసి సభ్యులు వాసంశెట్టి పెద్ద వెంకన్న వివిధ గ్రామాలసర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రవీందర్ రెడ్డిని అరెస్ట్ చేయాలి



విశాలాంధ్ర - కరప : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనసేన అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ భార్యపై సోషల్ మీడియా వేదికగా వర్ర రవీందర్ రెడ్డి అసభ్యకర పదజాలంతో మాట్లాడి మహిళల మనోభావాలు దెబ్బ తినే విధంగా ప్రవర్తించడం సరికాదని ఇతను పై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టు చేయాలని కరప మండల జనసేన నాయకులు బందారు మురళీకృష్ణ భోగిరెడ్డి కొండబాబు భోగిరెడ్డి గంగాధర్ పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చిన పోస్టింగులను సాక్ష్యాలుగా చూపించి కరప ఎస్ఐ నౌడు రామకృష్ణకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ప్రక్రియలో యాళ్ల వీర వెంకట సత్యనారాయణ, పేకెటి దుర్గాప్రసాద్, యారీస్, యాళ్ల హరినాథ్, సాకా శ్రీనివాస్, సైనివరపు భవాని శంకర్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ చిరస్మరణీయుడు

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: వైయస్సార్ శకం చిరస్మరణీయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. దివంగత నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా శనివారం స్థానిక ఓవర్ బ్రిడ్జి సెంటర్లో వైఎస్ఆర్ విగ్రహానికి మంత్రి కొట్టు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైకాపా పట్టణ అధ్యక్షులు గుండుబోగుల నాగు నాయకత్వం వహించారు. తొలుత మంత్రి కొట్టుతో పాటు పలువురు నాయకులు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కరి భాస్కర్‌రావు, వన్‌టౌన్ వార్డు సచివాలయాల కన్వీనర్ కొలుకులూరి ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో: కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు సంతమార్కెట్ వద్ద గల డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ లు కలసి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డిఎన్ఆర్ మాట్లాడుతూ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో ముందుకు వచ్చిన మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఈనాడు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు,రాష్ట్ర స్థాయి నాయకులు,మండల స్థాయి నాయకులు,గ్రామ స్థాయి నాయకులు,పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గణపవరంలో: దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులు, పేదల హృదయాల్లో ఎప్పుడూ నిలిచి ఉంటారని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 74 వ జయంతిని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా బువ్వనపల్లి, గణపవరం ఇందిరమ్మ కాలనీలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పాలన చేసిన దివంగతనేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తి గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమం అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వృద్ధులకు దుప్పట్లు, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మూరా అలంకారం, కిలారి నాగమణి, రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, ఎంపీపీ దండు రాము, కాకర్ల విష్ణు శ్రీనివాసరావు, వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ దండ రాము, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాళ్లలో : మండలంలోని పెదఅమిరం గ్రామంలో డాక్టర్ వై.య.స్.ఆర్ విగ్రహం నందు దివంగత డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి వేడుకలు డి.సి.సి.బి చైర్మన్ పి.వి.ఎల్.నరసింహరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాళ్ల మండల జడ్పిటిసి, ఎంపీపీ, కాళ్ల మండల పార్టీ అధ్యక్షుడు, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వైయస్ రాజశేఖరరెడ్డి అభిమానులు నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయసాధనకు అందరూ కృషి చేయాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ పేర్కొన్నారు. డాక్టర్ వైయస్సార్ 74 వ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిగురుకోట, ముదినేపల్లి, వడాలి, పెదపాలపర్రు, సింగరాయపాలెం, అల్లూరు, వైవాక తదితర గ్రామాల్లో వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మగడ్డ కైకమ్మ బిక్షాలు, జాస్తి రాజేంద్రప్రసాద్, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ రాచూరి రాధ, కోమటి విష్ణువర్ధన్, శీలం రామకృష్ణ , బేతపూడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

భీమవరం టౌన్‌లో : స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఆనాడు ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకోవడానికి రాష్ట్రమంతా పాదయాత్ర చేశారని, ఆయన అధికారం చేపట్టిన వెంటనే విద్యుత్ బకాయిలను రద్దుచేసి రైతులకు మేలు చేయడంతో పాటు, పావలా వడ్డీకే బ్యాంకుల ద్వారా రుణాలు అందించి మహిళల ఆర్థిక అభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు. రాష్ట్ర క్రిస్టియన్, మైనార్టీ సెల్ చైర్మన్ మేడిది జాన్సన్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసి ప్రజల్లో రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో : పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని గవరవరం గ్రామ కమిటీ అధ్యక్షులు శీమకుర్తి సత్యనారాయణ పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి సందర్భంగా గవరవరం గ్రామంలో ప్రధాన రహదారిపై ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద సత్యనారాయణ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను పార్టీ నాయకుల, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడిగా ఉన్నప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పరిపాలన కొనసాగించి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలను ఎంతగానో అభివృద్ధి చేశారని, ప్రతి పేదవాని గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరవాసరంలో: జనహృదయనేత, పేదల పాలిట పెన్నిధి, పేద ప్రజల ఆశాజ్యోతి, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డని అటువంటి మహా నాయకుడిని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని వీరవాసరం, రాయకుదురు గ్రామాల సర్పంచ్ లు చికిలే మంగ తాయారు, గెడ్డం భారతి లు తెలిపారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి 74వ జయంతి ని వీరవాసరం, రాయకుదురు గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి, చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమాలలో మద్దాల సత్యనారాయణ మూర్తి, నూకల కనకారావు, పోలిశెట్టి దాసు, కాయల నానిబాబు, గుబ్బల సత్యనారాయణ, సత్తార్ సాహెబ్, గెడ్డం రత్నంరాజు, ముత్యాల జగన్, తోట పెద్దిరాజు, తానేటి ప్రసాద్, మల్లాది రామరావు, పెద్దిరెడ్డి చిన్న ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టి నరసాపురంలో: మండలంలో వైఎస్ఆర్ సిపి ఆధ్వర్యంలో నిర్వహించారు.టి నరసాపురం, కేతవరం, బందంచర్ల, మక్కినవారిగూడెం,రాజు పోతే పల్లి, తెడ్లం, బొర్రంపాలెం, మల్లుకుంట, అప్పలరాజు గూడెంగ్రామాల్లో రాజ శేఖర్ రెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బొర్రంపాలెం గ్రామంలో పెండ్యాల అభిషేక్ ఆర్థిక సహాయంతో వృద్ధులకు దుప్పట్లు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేతవరం సర్పంచ్ తడికలపూడి శివ మాధవి కిషోర్,రాజు పోతే పల్లి ఎంపిటిసి బొడ్డపాటి రాంబాబు, తడికలపూడి శివానంద శర్మ, కొనకళ్ళ సర్వేశ్వర రావు, గుండె పాండురంగ, గుడిదల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో : డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్ నెరవేర్చుతున్నారని జెడ్పిటిసి మల్లం వసంతరావు ఎంపీపీ కోర్స పోచమ్మ అన్నారు. వైయస్సార్ జయంతి వాడవాడలా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ వనమా రామకృష్ణ, సొసైటీ అధ్యక్షులు బోధ శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు చందా ప్రసాద్, చిట్టిబొమ్మ శ్రీనివాసరావు , పంచాయతీ ఉప సర్పంచ్ బొంతు రవితేజ, కక్కిరాల చక్రి, రాము, ప్రేమ్ కుమార్ ,నరేంద్ర గంధం బోసు, బొంతు వెంకటేశ్వరరావు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో : దివంగత నేత డా.వైయస్. రాజ శేఖర రెడ్డి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. పట్టణ వైసీపీ అధ్యక్షులు పిపిఎస్.చంద్ర రావు అధ్యక్షతన డాక్టర్ వైయస్ఆర్ 74 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా స్థానిక గంగానమ్మ గుడి వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ,ఏఎంసి వైస్ చైర్మన్ తాతకుంట్ల రవికుమార్, వైసీపీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం లక్ష్మీ నారాయణ థియేటర్ వద్ద, మదర్ థెరిస్సా సెంటర్,ఆర్టీసి బస్టాండ్ దగ్గర టాక్సీ స్టాండ్ వద్ద, పేరంపేట రోడ్ లో పోస్టాఫీసు వద్ద,అనంతరం ఎస్సీపేటలోని సీఎస్ఐ స్కూల్ వద్ద ,పాత బస్టాండ్ వద్ద, ఇందిరానగర్ కాలనీ లో ఉన్న వైయస్సార్ విగ్రహాలకు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చాట్రాయిలో : వైఎస్ రాజశేఖరరెడ్డి జీవితం, ముఖ్యమంత్రి గా ఆయన పరిపాలన విధానం చారిత్రాత్మక మైనదని పలువురు నేతలు కొనియాడారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన చాట్రాయి గ్రామంలో నాయకులుదామెర ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించగా ఎపి కోపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు మిద్దె బాలకృష్ణ, మండల పరిషత్తు ఉపాధ్యక్షులు పుచ్చకాయల సుబ్బారెడ్డి, చల్లగుళ్ళ జగన్ మోహన్ రావు, సీనియర్ నాయకులు చెలికాని బాబ్జి సంకు సత్యనారాయణ దామెర బుచ్చిబాబు పాములపాటి ప్రసాద్ రెడ్డి, కొండపల్లి వేణు కంచర్ల భాస్కరరావు దారారాజు పాల్గొన్నారు. పోలవరంలో పి ఎస్ ఎస్ ఏ పర్సన్ చెలికానిబాబ్జి ఆధ్వర్యంలో నిర్వహించారు. పర్వతాపురంలో సర్పంచ్ మిద్దే శివాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నరసింహారావు పాలెం లో మండల పరిషత్ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.చనుబండలో కంచర్ల భాస్కరరావు, వనమావాసు, వంకిణీ వేంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

తణుకులో : చిరస్మరణీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ని రాష్ట్ర పౌరసరఫరాలు,వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. వైయస్ ఆర్ 74వ జయంతి సందర్భంగా శనివారం నిర్వహించిన పలు కార్య క్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన ఆరోగ్యశ్రీ, ఫీజ్ రీయంబర్స్మెంట్ వంటి కార్య క్రమాలు ద్వారా ప్రజలు ఆయన్ను తమ గుండెల్లో పదిలంగా నిలుపుకున్నారన్నారు. అనంతరం భారీ కేకును కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు దుప్పట్లను అందజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సందర్శించి వైయస్సార్ 74వ జయంతి సందర్భంగా రోగులకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది ఏర్పాటు చేసిన కేకును మంత్రి కట్ చేశారు . ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్ ,రాష్ట్ర శెట్టిబలిజ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య ,వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్. ఎలీజా శనివారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. పట్టణంలో 8 పనులకు శంకుస్థాపనలు, నాలుగు పనులకు ప్రారంభోత్సవాలు చేసినట్లు కమీషనర్ పి.భవానీ ప్రసాద్ తెలిపారు.వీటి విలువ రూ. 2.11 కోట్ల రూపాయలని చెప్పారు.ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయాన్ని డాక్టర్ వై ఎస్ రాజశేఖర రెడ్డి పురపాలక సంఘ కార్యాలయంగా మార్పు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి,వైస్ చైర్మన్‌లు ముప్పిడి వీరాంజనేయులు, కంచర్ల వాసవి రత్నం,కౌన్సిలర్ లు కాసర తులసి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉండిలో : దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని డిసిసిబి చైర్మన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ పివిఎల్ నరసింహారాజు అన్నారు. రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం ఉండి పోలీస్ స్టేషన్ పక్కన రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేసిన అనంతరం వృద్ధులకు దుప్పట్లు చీరలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరసింహారాజు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఆనాడు ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకోవడానికి రాష్ట్రమంతా పాదయాత్ర చేశారని, ఆయన అధికారం చేపట్టిన వెంటనే విద్యుత్ బకాయిలను రద్దుచేసి రైతులకు మేలు చేయడంతో పాటు, పావలా వడ్డీకే బ్యాంకుల ద్వారా రుణాలు అందించి మహిళల ఆర్థిక అభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, జడ్పిటిసి రణస్థుల కనకదుర్గ మహంకాళి గ్రామ సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ మాట్లాడారు. ఏడిద వెంకటేశ్వరరావు, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ గుల్లిపల్లి అచ్చారావు, ఉండి ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

దాహార్తి తీర్చిన దంపతులకు సన్మానం

విశాలాంధ్ర-భీమడోలు: డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా రేవడ శ్రీను దంపతులకు వారి సేవలను గుర్తించి ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు ఆయన క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించి, రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వాసు బాబు మాట్లాడుతూ డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి కాలంలో రేవడ శ్రీను, నాగమణి దంపతులకు గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స, నాగమణి వెన్నుపూస చికిత్స ఆరోగ్యశ్రీలో చేయించిన సందర్భంగా కృతజ్ఞత భావంతో శ్రీను దంపతులు భీమడోలు వై. జంక్షన్ వద్ద ప్రజలందరికీ కూడా మండు వేసవికాలంలో అన్ని రోజులు ప్రజల దాహార్తి తీర్చుటకు మజ్జిగ,త్రాగు నీరు పంపిణి చేశారని తెలిపారు. ప్రజలందరూ శీను దంపతులను ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

హిందూ దేవాలయాల జోలికి వస్తే సహించేది లేదు



విశాలాంధ్ర-ఆకివీడు : హిందూ దేవాలయాల జోలికి వస్తే సహించేది లేదని ఆకివీడు జనసేన నాయకులు గవర అనిల్ కుమార్, కారంపూడి జానకి సుమంత్ అన్నారు. శనివారం దుంపగడప గ్రామ పంచాయతీ పరిధిలోని ఉప్పుటేరు కాటన్ పార్క్ వద్ద ఉన్న సంజీవని అభయాంజనేయ స్వామి ఆలయం ఎదురుగా సుమారు 80 సంవత్సరాల నుంచి ఉన్న గానుగ చెట్టుని గుర్తుతెలియని వ్యక్తులు తొలగించడంతో వారి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హైవే డిఇ తో మాట్లాడితే తమకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారని, చెట్టును తొలగించిన వారు ఎవరో తమకు తెలుసని, వారు ఆలయాన్ని కూడా తొలగిస్తామని ఆలయ నిర్వాహకులను బెదిరించడం జరుగుతుందని, తక్షణం వారిపై చర్యలు తీసుకుని హిందూ ధర్మాన్ని కాపాడాలన్నారు. లేకుంటే ఎంతటి పోరాటానికైనా మేము సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిద్దె విశ్వేశ్వరరావు, ఆలయ నిర్వాహకుడు ఆంజనేయులు, నేరెళ్ల అయ్యప్ప, సాయి, లక్ష్మణరావు , తెలుగుదేశం నాయకులు గుడిగంటల వెంకటేశ్వరరావు, ఐస్ నాగరాజు, మల్లీ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి.. క్షీరారామం చైర్మన్‌గా కోరాడ

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా కోరాడ శ్రీనివాసరావు శనివారం పెద్దల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ ఈవో యాళ్ల సూర్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయించి, బాధ్యతలను అప్పజెప్పారు. చైర్మన్ గా కోరాడ శ్రీనివాసరావు తోపాటు, ట్రస్ట్ బోర్డు సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి విజయవంతంగా ఆలయ అభివృద్ధికి కోరాడ శ్రీనివాసరావు కృషి చేసిన నేపథ్యంలో ఆయనను తిరిగి మరోసారి చైర్మన్ పదవికి ఎంపిక చేయడం పట్ల పలువురు పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైఎస్ఆర్‌కు వాడవాడలా నివాళులు

విశాలాంధ్ర-అమలాపురం : అమలాపురం హైస్కూల్ సెంటర్‌లో డాక్టర్ వైయస్ఆర్ విగ్రహానికి పుష్పాలం కరణ చేసి ఘన నివాళులు అర్పించారు. కార్య క్రమంలో రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణ, మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి డా పినిపే శ్రీకాంత్ చెల్లుబోయిన శ్రీనివాస్ సంసాని బులినాని, ఖాదర్ మట్టపర్తి నాగేంద్ర కుడుపూడి బాబు కుడుపూడి సత్యకల్యాణి గోవ్వాల రాజేష్ తదితరులున్నారు.

జెఎన్‌టియుకె ప్రాంగణంలో : జెఎన్‌టియుకె ప్రాంగణంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎన్‌టియుకె ఉన్నతాధికారులు డా వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ముఖ్యఅతిథిగా ఉపకులపతి ప్రొ జివిఆర్ ప్రసాదరాజు విచ్చేయగా అతిథులుగా రిజిస్ట్రార్ ప్రొ. ఎల్. సుమలత, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎంహెచ్ ఎం కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ జివిఆర్ ప్రసాదరాజు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఎప్పుడూ చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ రంగాన్ని, వర్గాన్ని విస్మరించకుండా సుపరిపాలన అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎల్ సుమలత, డైరెక్టర్లు ప్రొఫెసర్ వి రవీంద్ర, ప్రొఫెసర్ కెవిఎస్‌జి మురళీకృష్ణ, ప్రొఫెసర్ వి శ్రీనివాసులు, ప్రొఫెసర్ ఏ కృష్ణమోహన్, ప్రొఫెసర్ బి కృష్ణారావు, ప్రొఫెసర్ కె వెంకటరెడ్డి, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎంహెచ్ఎం కృష్ణప్రసాద్, యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డాక్టర్ జి శ్యామ్‌కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో : ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని పోలమ్మ చెరువు గట్టు వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ విగ్రహానికి పూలమాలలువేసి కేక్ కటింగ్ చేసి ప్రభుత్వ ఆసుపత్రో రోగులకు, వృద్ధులకు, ఫ్రూట్స్, బ్రెడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోటలో : సామర్లకోట మండలం పి వేమవరం గ్రామంలో జెడ్పీటీసీ ఎలిసెట్టి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ విద్యా, వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. తనయుడు జగన్మోహన్ రెడ్డి 10 అడుగులు ముందుకు వేస్తున్నారని అన్నారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించినవారిలో సర్పంచ్ ఎలిశెట్టి నూకరత్నం, భీమన్నదొర, మాజీ సర్పంచ్ మునిరెడ్డి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ అతిలి సుబ్బలక్ష్మి, దివాకర్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరపల్లిలో : పేదల పెన్నిధి రైతు బాంధవుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే తలారి వెంకటరావు అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన జయంతి సందర్భంగా దేవరపల్లి స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పలువురు ప్రజా ప్రతినిధులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును ఎమ్మెల్యే తలారి వెంకట్రావు కట్ చేసి ప్రజా ప్రతినిధులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దన్ రావు, ఎంపీపీ కేవీకే దుర్గారావు, వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

అనపర్తిలో : వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమలు చేసిన సంక్షేమ,అభివృద్ధి పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. స్థానిక కెనాల్ రోడ్డులో గల ఆయన విగ్రహానికి పూల మాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతుల పక్షపాతి అని అందుకోసమే ఆయన జయంతిని పురస్కరించుకొని రైతు దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం వైయస్సార్ విగ్రహ ప్రాంగణంలో ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), రంగంపేట మండల ఇన్‌చార్జి, పార్టీ అనపర్తి పట్టణ అధ్యక్షులు నల్లమిల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురంలో : పేదలకు పలు సంక్షేమ పథకాల ద్వారా జన రంజక పాలన అందించిన మహోన్నత వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ కొనియాడారు. శనివారం మండలంలోని వాదాలకుంట గ్రామంలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 74 వ జయంతి వేడుకలు సర్పంచ్ జొన్నకూటి మణెమ్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కాపులపాటి లలిత, ఎంపీపీ, సర్పంచ్ పలువురు నాయకులు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో, వైసిపి మాజీ మండల అధ్యక్షుడు ఖాదరవల్లి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉప్పలపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మండపేటలో : సంక్షేమ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దిన మహోన్నతుడు దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి అని మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం 74వ జయంతి వేడుకల సందర్భంగా శనివారం చైర్ పర్సన్ దుర్గారాణి, వార్డు కౌన్సిలర్స్, పార్టీ నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వైసీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 7వ వార్డు ఆదర్శ హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంధ సేవా సంస్థలో నిరుపేదల సమక్షంలో ఆమె కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. సంస్థలోని వృద్ధులకు, అనాథలకు పలు రకాల ఆహార పదార్థాలతో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు మీగడ శ్రీనివాస్, షేక్ అలీఖాన్ బాబా, కౌన్సిలర్లు, పోతంశెట్టి ప్రసాద్, ఎర్నేని ప్రభావతి, కొవ్వాడ బేబి, శెట్టి కళ్యాణి, నీలం దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు. మండపేటలో కూడా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు అధ్యక్షతన జరిగిన జయంతి వేడుకల్లో చైర్ పర్సన్ దుర్గారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజారత్న జంక్షన్లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి చైర్ పర్సన్ రాణి, వైఎస్సార్సీపీ జగ్గంపేట నియోజక వర్గ పరిశీలకుడు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదర, వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణలు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఉండ్రాజవరంలో : దివంగత నేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతి మండలంలోని గ్రామాలలో వైయస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రాలలో రైతు దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి, ఉండ్రాజవరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, వేలివెన్నులో సొసైటీ అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ బ్రహ్మానందం, చివటం కొఠారు సత్యనారాయణ, దమ్మెన్ను గురజర్ల వీర వెంకట సత్యనారాయణ, వ్యవసాయ శాఖ అధికారి ఎం. విశ్వాసరావు, రైతులు, వైఎస్ఆర్సీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్గంపేటలో : దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బడుగు బలహీన వర్గాల వారికి మంచి చేశారనేది ప్రతి ఒక్కరి మాట అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు నియోజవర్గ వ్యాప్తంగా వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. జగ్గంపేటలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ క్రీస్తు శకం, క్రీస్తుపూర్వం అని ఎలా అంటామో అదే తరహాలో రాజశేఖర్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను అయన పాలనకు ముందు, దిగవంతుడు అయిన తర్వాత ప్రజలు కొనియాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అత్తులూరి నాగబాబు, తోట రవి, జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా, వైసిపి నేత ఒమ్మి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలులో : రోగులకు ఆరోగ్య శ్రీ ద్వారా పునర్జన్మ కల్పించిన మహోన్నత వ్యక్తి, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో డాక్టర్ వైయస్సార్ 74జయంతిని స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులార్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ ఫీజు రియంబర్స్ పథకం ద్వారా ఎంతో మంది పేద బిడ్డలకు కార్పొరేట్ విద్యను ఉచితంగా అందజేసిన ఘనత డాక్టర్ వైయస్సార్‌కే దక్కుతుందన్నారు. తెలుగు ప్రజలు ఉన్నంతకాలం ఎప్పటికి పేద ప్రజల హృదయాల్లో వైయస్సార్ స్థిర స్థాయిగా బ్రతికే ఉంటారన్నారు.అనంతరం నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు,రొట్టెలను శాసనసభ్యులు జి. శ్రీనివాస్ నాయుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముళ్ళపూడి శ్రీనివాస చౌదరి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బురుగుపల్లి సుబ్బారావు,జెడ్పీటీసీ కొయ్యే సూరిబాబు, ఎంపీపీ తిరుమల్ల భాగ్యలక్ష్మి వైఎస్ఆర్సిపి మండల, పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతానగరంలో : మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో వాడవాడలా మహా నేత వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకలు జరిగాయి. దీనిలో భాగంగా వంగలపూడి కుంఛా భాస్కరరావు అధ్వర్యంలో జరగగా సీతానగరం గ్రామంలో మదర్ థెరిస్సా సెంటర్లో ఆత్మ చైర్మన్ డాక్టర్ బాబు అధ్వర్యంలో మాజీ ఉమ్మడి అంధ్రప్రదేశ్ సీఎం రాజశఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరిఒకరకు పంచి పెట్టుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద ప్రజల గుండెలో ఆరోగ్య శ్రీ పేరుతో చెరగని ముద్ర వేసిన మహా నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ద్వారపూడి రామకృష్ణ, కొండలరావు, రఘు, మట్ట కాపు, వలవల వెంకటరాజు, మొదలగు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కరపలో : కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని వైసీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు, మండల పార్టీ అధ్యక్షులు చింత ఈశ్వరరావు, జడ్పిటిసి వై.సుబ్బారావు, గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి నెట్ కేఫ్ డైరెక్టర్ సాదే విజయలక్ష్మి వీర రాఘవులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండల పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రావులపాలెంలో : రావులపాలెం మండలం ఊబలంక మదర్ థెరిసా ఆశ్రమంలో శనివారం దివ్యాంగులు, అనాథ చిన్నారుల మధ్య దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ సాకా మణికుమారి, జెడ్పీ మాజీ ప్రతిపక్ష నేత సాకా ప్రసన్న కుమార్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఆశ్రమంలో చిన్నారులకు అన్నదానం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గెడ్డం ఆశ, ముళ్ళ జనార్దన్, గాడి క్రిష్టఫర్, సత్తి ఆంజనేయరెడ్డి, పోతుల మనోజ్, సాకా రవి తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురంలో: ఆత్రేయపురం గ్రామంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ర్యాలీ గ్రామంలో డాక్టర్ వైయస్ఆర్ విగ్రహానికి పుష్పాలంకరణ చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల జడ్పిటిసి బోణం సాయిబాబు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్సుమెంట్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. సర్పంచ్ కే లక్ష్మి ఎంపీటీసీలు వార్డు నెంబర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మెర్లపాలెంలో రాజశేఖరరెడ్డి చిత్రపటానికి జంపన సుబ్బరాజు, పల్లా త్రిమూర్తులు, కొమ్మర లక్ష్మణరావు, నాని, మాల్లినిడి నాగరాజు, పెరుమల్ల వాసు, మెర్ల బురయ, రవూరి రంగనాయకుల్, గునిశేటి రామకృష్ణ, వెలిపె వీర్రాజు, మెర్ల సురన నివాళులర్పించారు. నార్కెడుమిల్లి గ్రామంలో డా వైయస్ఆర్ విగ్రహానికి పుష్పాలంకరణ చేసి ఘన నివాళులు అర్పించారు.

కిర్లంపూడిలో: ప్రజా హృదయాలలో చిరస్మరణీయుడు దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పురస్కరించుకుని కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం గోనేడ, పాలెం, వారధి పై ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి పలు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసి, ప్రజా మన్ననలు పొందటమే కాకుండా, ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి లక్షలాది మంది పేద ప్రజలకు ప్రాణం పోసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆయన పేదల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారన్నారు. ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి బాటలో నడుస్తూ మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజా మన్ననలు పొందుతున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, అల్లు విజయకుమార్, అల్లు శివరామకృష్ణ, జనపరెడ్డి బాబు, మండల వైసిపి అధ్యక్షుడు దోమాల గంగాధర్, తోట విష్ణు, బందారు ప్రసాద్, సరిసే సంతోష్, అడబాల సుబ్బారాయుడు, అడబాల కొండబాబు, కాయల శివ అడబాల శ్రీను అధిక సంఖ్యలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పిఠాపురంలో : పిఠాపురం స్థానిక మున్సిపల్ ఆఫీస్ వద్ద స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం శాసనసభ్యులు పెండెం దొరబాబు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాలల్లో చిరస్మరణీయుడుగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరులో : ఆలమూరు మండలంలోని పలు గ్రామాలలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలమూరులో సర్పంచ్ ఎన్ లావణ్య కుమార్ రాజా, వైసిపి గ్రామ కమిటీ ప్రెసిడెంట్ రావాడ సత్తిబాబు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు ఘన నివాళులు అర్పించారు. మడికి గ్రామంలో వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఎనమదల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. చెముడులంకలో మండల వైసిపి కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాసు ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. చొప్పెల్ల గ్రామ సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళలు అర్పించారు. అనంతరం చొప్పెళ్ల పీహెచ్సీలో రోగులకు స్వీట్లు,పళ్ళు,రొట్టెను పంపిణీ చేశారు. జొన్నాడలో ద్వారంపూడి నాగేంద్ర సత్యనారాయణ రెడ్డి (దొరబాబు), నాంద్ర నాగమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న వైయస్సార్ విగ్రహాలతో పాటుగా పలువురు దేశ నాయకుల విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళలు అర్పించారు. పెద్దపల్ల నెక్కంటి వెంకట్రాయుడు(బుజ్జి), సర్పంచ్ ఏడిద సత్యశ్రీ మెహర్ ప్రసాద్ ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళలు అర్పించారు. గుమ్మిలేరులో సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. చింతలూరులో నామాల శ్రీనివాసు ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలతో ఘన నివాళలు అర్పించారు. నర్సిపూడిలో వైసిపి గ్రామ కమిటీ ప్రెసిడెంట్ చల్లా సుబ్రహ్మణ్యం, పద్మ, సర్పంచ్ కందిబోట్ల శ్రీను ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళలు అర్పించారు. అనంతరం 100 మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి

విశాలాంధ్ర - రాజానగరం : విద్యతోపాటు క్రీడలు,అన్ని రంగాలకు ప్రాధాన్యం కల్పించాలని డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ అధినేత సుంకర వెంకటేశ్వరరావు అన్నారు.మండలంలో వివిధ గ్రామాల్లో విస్తరించిన సుంకర ఫౌండేషన్ ఉచిత మగ్గంవర్క్ శిక్షణ తరగతుల ను పరిజెల్లిపేట గ్రామాల్లో శనివారం ప్రారంభించారు. దీనిలో భాగంగా సుమారు 50 మంది మహిళలుకు ఉచితంగా కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పటి నుండే పిల్లలకు ఏ రంగంలో ఆసక్తి ఉందో తల్లిదండ్రులు గుర్తించి మరింత తర్ఫీదును అందిస్తే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అదిరోహిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీలు సుంకర నాగేశ్వరరావు, వినీల, శిక్షకు రాలు బొంతల లత, ఫౌండేషన్ సభ్యులు మీనా,నాగమణి, కృష్ణ వేణి,సత్య తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ అనుమతులు రద్దు చేయాలని నిరాహార దీక్ష

విశాలాంధ్ర - గొల్లప్రోలు : కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు వర్మ ఆదేశాల మేరకు నిరాహార దీక్ష చేపట్టారు. కొడవలి గ్రామంలో ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న వారికీ పట్టాలు ఇవ్వాలని, అక్రమ మైనింగ్ అనుమతులు రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేపట్టారు. మాజీ జడ్పీటీసీ మడికి ప్రసాద్ మాట్లాడుతూ సాగుదారులకు అన్యాయం చేస్తూ అక్రమంగా మైనింగ్‌కు ప్రయత్నిస్తే సహించేది లేదని వైసీపీ ప్రభుత్వ నాయకులను హెచ్చరించడం జరిగింది. ఇది అంతా అధికార ఎమ్మెల్యే కన్నుసెనలోనే జరుగుతుందని, తక్షణమే మైనింగ్ తవ్వకాలు ఆపాలని కోరారు. ఈ దీక్షకు మాజీ ఎంపీ హర్షకుమార్ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో గింజాల నాగేశ్వర రావు, బులిపే బుల్లబ్బాయి, పల్లా ఏసుబాబు, కుక్కా కృష్ణ, కుక్కా బుసియ్య, మొరుకుర్తి ఏసుబాబు, మొల్లి చిన్నబాబు, కృష్ణ, బద్ద చిన్న బాబు, కుకా లచ్చాబాబు, కుక్కా శ్రీను, మరియు మల్లిపూడి వీరబాబు, ఓరుగంటి వీరబాబు, బోనబోయిన శివ, బత్తుల శ్రీను, మఠం బుజ్జి, శీరం రమణ తదితరులు పాల్గొన్నారు.